# పొంగులేటిపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ గిరిజన సంఘం



పాలేరు, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కూసుమంచి మండల కాంగ్రెస్ గిరిజన సంఘం కూసుమంచి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ నందు మినీగాంధీ భవన్ అయిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ హాఫీజుద్దీన్ ఇంటివద్ద పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘ సీనియర్ నాయకులు బాణోత్ పీర్యానాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు మేలు చేసిన పథకాలు వారి ఉన్నతికై రిజర్వేషన్ లాంటివి ఏర్పాటు చేసిన విషయాన్ని వివరిస్తూ ఈరోజు పలు పార్టీల్లో ఉన్న గిరిజన సోదరులు వాటిని మరిచి కాంగ్రెస్ పార్టీని పార్టీలోని నాయకులను విమర్శిస్తూ రాక్షసానందాన్ని పొందుతున్నారని విమర్శించారు. మండల గిరిజన సంఘం నాయకుడు బాసు నాయక్ మాట్లాడుతూ మొన్న క్యాంపు కార్యాలయంలో పొంగులేటిపై ఎంపీపీ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గోరీలపాడు తండా మాజీ సర్పంచ్ బాణోత్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గిరిజనుల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో మండల గిరిజన బాధ్యులు పలువురు మాట్లాడారు. క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొంగులేటి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. పొంగులేటి పై ఎవరెన్ని కుట్రలు పన్నినా వారి గెలుపును ఎవరూ ఆపలేరని వారి వెనుక మండల కాంగ్రెస్ గిరిజన సంఘం ఉంటుందని స్పష్టం చేశారు. మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ పీర్యానాయక్, బనోత్ బాసు నాయక్, వద్య సెత్రం నాయక్, మంచ్యా నాయక్, కిషన్ నాయక్, వద్య సామా నాయక్, సైదులు నాయక్, వెంకటేష్ నాయక్, బాబు నాయక్, రాగు నాయక్, రవి నాయక్, బాలాజీ నాయక్, గోపి నాయక్, భిక్షం నాయక్, లచ్చు నాయక్, వెంకటేష్ నాయక్, సత్యం నాయక్, పుల్లయ్య నాయక్, గన్యా నాయక్, లాల్ సింగ్ నాయక్, శంకర్ నాయక్, రాజూ నాయక్, నాగేశ్వరరావు నాయక్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, బొంగా నాయక్, బాలూ నాయక్, రాము నాయక్, బాబు నాయక్, భిక్షం నాయక్, రాములు నాయక్, భూక్యా కొట్యా నాయక్, తేజవత్ లోక నాయక్, తేజవత్ రవి నాయక్, గుగులోత్ లచ్చు నాయక్, తేజవత్ రాజరామ్, బానోత్ రవివర్మ, తదితరులు పాల్గొన్నారు.

# జాల,కుర్రారం లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

- కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో గడపగడపకు
- గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హ్యాట్రిక్ ఖాయం
- మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి





రాజాపేట, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం జాల, కుర్రారం గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, కుర్రారం గ్రామ సర్పంచ్ జూకంటి మమతా బాలస్వామి, ఉప సర్పంచ్ బూత్కూర్ నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొన్నాళ్ల మల్లారెడ్డి, రేకులపల్లి మల్లారెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ఠాకూర్ భగత్ సింగ్, జాల సోషల్ మీడియా అధ్యక్షుడు గుర్రాల బాల కనకయ్య, బీఆర్ఎస్వి అధ్యక్షుడు దొమ్మాట వినయ్, యూత్ లీడర్ గజం నరసింహులు, బీఆర్ఎస్ కార్యకర్తలు కొనియాల నరసింహారెడ్డి, బీకాంసింగ్, పరమేశ్వర్ రెడ్డి, కొండం మహేందర్ రెడ్డి, ఉపేందర్ సింగ్, ఠాకూర్ శ్యామ్ సింగ్, మహేంద్ర యువసేన అధ్యక్షుడు పసుపుల వెంకటేష్, జైవీర్ సింగ్, శివ, గుర్రాల గణేష్, గుర్రాల కోటయ్య, దొబ్బల మురళి, చాకలి చంద్రయ్య, బర్మ దేవుని మల్లయ్య, ముక్కెర సాయిలు, మన్నకిష్టయ్య, మొగిలి నారయ్య, బర్మా ఐలయ్య, దొబ్బల కనకయ్య, మొగిలి వెంకటయ్య, కొన్యాల రాంరెడ్డి, దొబ్బల గణేష్, కుర్రారం గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు ఎండి. యాకూబ్, పాండు, మల్లారెడ్డి, తదితర గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఘనవిజయంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం చేశారు.

# నాలుగేళ్లు ప్రతి క్షణం నియోజకవర్గ అభివృద్ధి చేసా

- ప్రజల సంక్షేమం కోసమే కష్టపడ్డా
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





గరిడేపల్లి, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ప్రచార శైలిపై నాయకులతో చర్చించి, గరిడేపల్లి మండల బూత్ కన్వీనర్లకు, ఇన్చార్జిలకు, దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలో, పొనుగోడు రోడ్, ఎంబిఆర్ ఫంక్షన్ హాల్ నందు గరిడేపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల బూత్ కమిటీ మరియు ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హుజుర్ నగర్ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గరిడేపల్లి మండల సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ ఇంచార్జిలు, గ్రామ ఇంచార్జిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి, బూత్ స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొని, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మన హుజుర్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని అత్యధిక మెజారిటీ తో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఇంటికి, ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని అన్నారు. ఎన్నికల ప్రచార శైలి, అనురించాల్సిన పద్ధతులపై నాయకులతో చర్చించారు

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఏదీ ఏమైనా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చే టూరిస్టులను నమ్మొద్దు. అని అన్నారు. కొందరు ప్రజలను మధ్య పెట్టే ప్రయత్నం చేస్తరని, అలాంటి వారికి రాజకీయ సన్యాసం తప్పదని అన్నారు. అలాగే ఈనెల అక్టోబర్ 31న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అంతా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి మండలానికి 15 వేల మంది హాజరు కావాలని, జన సమీకరనకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, జడ్పీటీసీ అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తిండి కోసం మాత్రమే బతికే మేనిఫెస్టో కావాలా.....?

- ఆత్మగౌరవంతో బతికే బిఎస్పి మేనిఫెస్టో కావాలా....?
- బిఎస్పి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిని మేడి ప్రియదర్శిని







నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్): పది ప్రధాన హామీలతో బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో విడుదల చేసిన మ్యానిఫెస్టో రాష్ట్రంలో బహుజనులకు భరోసా కల్పించే అసలైన మేనిఫెస్టో అని నకిరేకల్ బి ఎస్ పి ఎమ్మెల్యే అభ్యర్థిని మేడి ప్రియదర్శిని అన్నారు. శనివారం నార్కట్ పల్లి మండలం చిప్పలపల్లి, తిరుమలగిరి, జువ్వుగూడెం, చిన్న కపర్తి, అవులోనిబావి గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా గడప గడపకు తిగుతూ ఏనుగు గుర్తుకు ఓట్ వేయాలని కోరారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ బీఎస్పీ మ్యానిఫెస్టోలో అందరికీ విద్య, వైద్యం, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, పేదలకు భూమి హక్కు, చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి పేరిట మహిళలకు వరాలు, ఇంటి హక్కు మొదలైన వాటికి పెద్దపీట వేసింది. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా రూపొందించిందన్నారు. ఈసారి నకిరేకల్ నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, మహేష్, యోగి, ఉదయ్, మల్లేష్, వినయ్, మల్లికార్జున్ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా కష్టపడాలి, విజయం సాధించాలి

- విజయవంతంగా ముగిసిన డివైఎఫ్ఐ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్



హనుమకొండ, అక్టోబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రతి క్రీడాకారుడు ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సుబేదారి ఎస్ఐ ఎన్ .రవి కిరణ్, అభిజ్ఞా చైర్మన్ కోలా ప్రతాప్ గౌడ్, వడుప్సా జిల్లా అధ్యక్షులు సతీష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరుగుతున్న డివైఎఫ్ఐ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జీవితంలో గెలుపు, ఓటమి సహజమని సాధించాలని తపనతో పని చేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని, ఓటమి జీవితానికి తొలిమెట్టని, ఓడిపోతే అసహనానికి గురికా వద్దని ఆందోళన పడాల్సిన అవసరం లేదని, సాధించాలనే తపనతో పని చేయాలని, క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుందని, పట్టుదల అలవరి స్తుందని, కొత్త ఆవిష్కరణలు కొత్త రికార్డులను, రూపొందించ బడతాయని అన్నారు. నేటి సమాజంలో యువతలో క్రీడా స్ఫూర్తి లేకుండా పోతుందని, ప్రతి యువకులు క్రీడ స్ఫూర్తిని అలవర్చుకుంటేనే సమాజం ముందుకెళుతుందని, నవ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం డివైఎఫ్ఐ క్రికెట్ టోర్నమెంట్లో విజేత లైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ సహాయ కార్యదర్శి మంద సురేష్, వల్లెపు లక్ష్మణ్, ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, వంగల ప్రణయ్, మెట్టు సమ్మయ్య, సముద్రాల రాజు, ఏనగంటి రామకృష్ణ, కోల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండల్ లో బిఆర్ఎస్ పార్టీకి షాక్

- కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నేతలు బారులు



పెద్దేముల్, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్): వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీలోకి పెద్దేముల్ మండలం నుంచి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పెద్దేముల్ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మారేపల్లి గ్రామం చెందిన మానెమ్మ భర్త గోపాల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మంబాపూర్ ఎస్.నారాయణరెడ్డి, పెద్దేముల్ మాజీ ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి, జీ.రాధకృష్ణ రెడ్డి, జీ హర్షవర్ధన్ రెడ్డి, కందనెల్లి మధుసూదన్ రెడ్డి, ఖానాపూర్ గోపాల్ రెడ్డి, వెంకటయ్య, టి.యేసు, లజర్, డిసిసిబి చైర్మన్, కాంగ్రెస్ నేత బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో నేతతో సంప్రదించారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వద్ద తగిన ప్రాధాన్యత లేకనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మారేపల్లి గోపాల్ రెడ్డి పేర్కొంటున్నారు. మరికొంతమంది నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సిద్ధమైనట్లు ప్రచారం కొనసాగుతుంది.

# రుక్మాపూర్ గ్రామంలో అన్నదాన కార్యక్రమం

- పాల్గొన్న చంద్రశేఖర్ ముదిరాజ్
- బీఎస్పీ తాండూర్ నియోజకవర్గం





పెద్దేముల్, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్): బీఎస్పీ తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ పెద్దేముల్ మండలం, రుక్మాపూర్ గ్రామంలో దుర్గమాత అమ్మవారి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో పాల్గొని ప్రజలను పలకరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తాండూర్ నియోజకవర్గ ఉప అధ్యక్షులు సొంశెట్టి జగదీశ్వర్, పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఎస్.రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ జైరామ్ ముత్యాల, యాలల్ మండల అధ్యక్షుడు ఎం.కృష్ణ, తాండూర్ మండల నాయకులు శ్రీకాంత్, వినోద్, పార్టీ నాయకులు రాజేంద్రప్రసాద్, రవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కలకలం... ముఠా అరెస్టు

- నలుగురు వ్యక్తుల అరెస్టు చేసిన అబ్కారీ అధికారులు
- 4 సెల్ ఫోన్లు, మూడు బైకులు, ఒక కారు స్వాధీనం





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్):జిల్లాలో గంజాయి కలకలం రేపుతోంది. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన కొందరు యువకులు గంజాయిని విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సోదా నిర్వహించి అదుపులోనికి తీసుకున్నట్లు జిల్లా సూపరిండెంట్ కే.నవీన్ కుమార్ తెలిపారు. శనివారం రామన్నపేట మండల ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బోదుల సంజీవ, పంపటి సాయి, కళ్లెం సాయికుమార్, నడవటి విశ్వేశ్వర్ అలియాస్ పండు లను అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద లభ్యమైన 3.2 కెజి ల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారుగా రూ. ఐదు లక్షలు ఉంటుందని తెలిపారు. వీటితో పాటు ఒక పల్సర్ బైకు,ఒక కారు,నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కారులో రెండు గ్రాముల గంజాయి గోలీలు గంజాయి పీల్చే గొట్టం, గంజాయిని భద్రపరిచే ఖాళీ సంచులు లభ్యమైనట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడు నెలల్లోగా పూర్తిస్థాయిలో గంజాయి అమ్మకాలను అరికట్టడంతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కే నవీన్ కుమార్, సీఐ నాగలత, ఎస్సై లు శంకర్, శోభారాణి, హెడ్ కానిస్టేబుళు ఆర్.రావోజి, కే తిరుమలేష్, కానిస్టేబుళ్లు కే.అశోక్, కె.వీరయ్య, కృష్ణారెడ్డి, అనిల్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోళ్ల సమస్య కి చెక్

- ఎలాంటి సమస్యలు వచ్చినా 7995120554 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయండి
- పౌర సరఫరాల జిల్లా మేనేజరు గోపీకృష్ణ ప్రకటన

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(తీన్మార్ న్యూస్): జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, 312 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమయ్యిందని, రైస్ మిల్లర్లు తగినంత మంది హమలీలను ఏర్పాటు చేసుకొని ధాన్యం దిగుమతిలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా వివిధ శాఖల సమన్వయానికి గాను తాలు, తరుగు పేరుతో మిల్లర్ల నుండి ఎదురవుతున్న సమస్యలు రవాణా, గోనె సంచుల సరఫరా, ట్యాబ్ ఎంట్రీ, ధాన్యం చెల్లింపులు వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి జిల్లా పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో 7995120554 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయబడిందని, ధాన్యం కొనుగోళ్లపై ఏ విధమైన సమస్యలు వచ్చినా ఈ టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ఆయన అట్టి ప్రకటనలో కోరారు.

# అజిత్ దోవల్‌తో ముఖాముఖి కోసం పుతిన్ అవస్థలు



మాస్కో : మన దేశ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తో ముఖాముఖి చర్చల కోసం రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. 55 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో ఇరువురు తమ భావాలను పంచుకున్నారు. ఈ వివరాలు మూడో కంటికి తెలియకూడదనే ఉద్దేశంతో వీరు ఉన్న గది నుంచి ఇతర ప్రతినిధులు, అధికారులను ఖాళీ చేయించారు. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ వివరాలను వెల్లడించింది. పుతిన్, దోవల్ ఈ నెల 9న మాస్కోలో సమావేశమయ్యారు. మాస్కోలోని ఇండియన్ ఎంబసీ ఇచ్చిన ట్వీట్‌లో, ఇరు దేశాల మధ్యగల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం కోసం నిరంతర కృషిని కొనసాగించాలని నిర్ణయించారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ సమస్యలపై విస్తృత స్థాయిలో చర్చించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం, దోవల్‌తో ముఖాముఖి సమావేశం ప్రారంభమవడానికి ముందు ఆ గదిలో ఉన్నవారినందరినీ అక్కడి నుంచి వెళ్లిపోవాలని పుతిన్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆ గదిలో దోవల్, పుతిన్ మాత్రమే ఉన్నారని, ఇరువురు ద్వైపాక్షిక అంశాలపై చర్చించారని, తమ తమ భావాలను పంచుకున్నారని సమాచారం. ఈ అరుదైన సమావేశం పుతిన్ చొరవతో జరిగినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్థాన్‌పై భద్రతా మండళ్ల కార్యదర్శుల/ఎన్ఎస్ఏల సమావేశాన్ని బుధవారం రష్యా నిర్వహించింది. ఇరాన్, కజఖ్‌స్థాన్, కిర్గిజ్‌స్థాన్, చైనా, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల నేతలు పాల్గొన్న ఈ సమావేశంలో దోవల్ మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని ఎగుమతి చేసేందుకు ఆఫ్ఘనిస్థాన్ భూభాగాన్ని ఉపయోగించుకునే అవకాశాన్ని ఏ దేశానికీ ఇవ్వకూడదన్నారు. ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు అవసరమైనపుడు తాము వారికి అండగా నిలుస్తామని తెలిపారు. న్యూఢిల్లీలోని రష్యన్ రాయబారి డెనిస్ అలిపోవ్ సోమవారం మాట్లాడుతూ, భారత దేశంతో రష్యా సంబంధాలను మరింత విస్తృతం చేసుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ మూడు నెలల క్రితం రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత దేశానికి రష్యా నుంచి చమురు దిగుమతులు సహా ఆర్థిక రంగంలో సంబంధాలను మరింత పెంచుకోవాలని నిర్ణయించాయి. న్యూఢిల్లీలో జీ-20 విదేశాంగ మంత్రుల సమావేశాలు మార్చి 1, 2 తేదీల్లో జరగబోతున్నాయి. ఈ సమావేశాలకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్‌రోవ్ హాజరయ్యే అవకాశం ఉంది.

# మోదీ ప్రజాదరణపై అదానీ దెబ్బ!

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ ఆగడాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మద్దతు ఉందనే ఆరోపణల నేపథ్యంలో ఆయనకు ప్రజాదరణ తగ్గిందో, పెరిగిందో తెలుసుకోవాలనే ఆసక్తి చాలా మందికి ఉంది. షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ ఆర్థిక సామ్రాజ్యం అతలాకుతలమవుతున్న తరుణంలో మోదీ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవడానికి ఓ సర్వే జరిగింది. విడుదలైన అప్రూవల్ రేటింగ్స్‌లో మోదీకి వ్యతిరేకంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా, ఆయనకు ప్రజాదరణ తగ్గలేదని స్పష్టమవుతోంది. అమెరికన్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ జనవరి 24న గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ స్టాక్ మేనిపులేషన్, అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతోందని ఆరోపించిన సంగతి తెలిసిందే. దీంతో కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, బీఆర్ఎస్ వంటి ప్రతిపక్ష పార్టీలు మోదీకి వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తున్నాయి. అదానీ గ్రూప్‌పై సంయుక్త పార్లమెంటరీ సంఘం చేత దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. పార్లమెంటు కార్యకలాపాలను స్తంభింపజేయడంతోపాటు వీధి పోరాటాలు కూడా చేస్తున్నాయి. అదానీని కాపాడటానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, నిష్పక్షపాత దర్యాప్తునకు ఆదేశించడం లేదని ఆరోపిస్తున్నాయి. ఈ ఏడాదిలో తొమ్మిది రాష్ట్రాల్లో ఎన్నికలు జరగవలసి ఉంది, వచ్చే సంవత్సరం లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నాయి. పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు మోదీ సమాధానం చెప్తూ, దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆశీర్వాదాలే తనకు రక్షణ కవచమని చెప్పారు. అబద్ధాలతో, దూషణలతో తనను నాశనం చేయలేరన్నారు.



ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "అదానీ, అదానీ" అంటూ గందరగోళం సృష్టించారు. ఈ నేపథ్యంలో సీ-ఓటర్ నిర్వహించిన సర్వేలో మోదీకి మద్దతు తగ్గలేదని వెల్లడైంది. అయితే ఈ సర్వేలో అదానీ అంశాన్ని ప్రస్తావించలేదు. ఫిబ్రవరి 5 వరకు ఈ సర్వేలో పాల్గొన్నవారిలో దాదాపు సగం మంది వరకు మోదీ పనితీరు పట్ల గొప్ప సంతృప్తి వ్యక్తం చేశారు. కొంత వరకు సంతృప్తి చెందామని సుమారు 30 శాతం మంది చెప్పారు. 2022 నవంబరులో వెల్లడైన సర్వే ఫలితాలు కూడా దాదాపు ఇదే విధంగా ఉన్నాయి. సీ-ఓటర్, 'ఇండియా టుడే' మూడ్ ఆఫ్ ది నేషన్ ఒపీనియన్ పోల్ ఫలితాలు జనవరిలో వెల్లడయ్యాయి. దీనిలో 72 శాతం మంది మోదీ పనితీరును మెచ్చుకున్నారు. గత ఏడాది ఆగస్టులో ఈ ఒపీనియన్ పోల్‌లో మోదీ పనితీరును 66 శాతం మంది మెచ్చుకున్నారు.

## అమెరికా గగనతలంలో మరో గుర్తు తెలియని వస్తువు...

# బైడెన్ ఆదేశాలతో కూల్చివేత...

వాషింగ్టన్ : అమెరికాలోని అలాస్కా గగనతలంలో ఎగురుతున్న గుర్తు తెలియని వస్తువును కూల్చేశారు. ఇది ఓ చిన్న కారు పరిమాణంలో ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాల మేరకు దీనిని కూల్చేశారు. గత శనివారం అట్లాంటిక్‌పై ఎగురుతున్న చైనా గూఢచర్య బుడగ ను కూల్చేసిన సంగతి తెలిసిందే. ఈ బుడగ కన్నా ఈ వస్తువు పరిమాణం తక్కువ. కూల్చేసిన వస్తువు అలాస్కా గగనతలంలో దాదాపు 40 వేల అడుగుల ఎత్తులో ఎగురుతూ ఉండేది. ఈ ప్రాంతంలో జనాభా సుమారు 300 మంది ఉంటారు. ఈ గగనతలంలో ప్రయాణించే విమానాల భద్రతకు ఇది ముప్పుగా పరిణమించింది. ఇది ఎక్కడి నుంచి వచ్చిందో అంతుబట్టడం లేదు. ఇది మానవ రహిత వస్తువు అని వైట్ హౌస్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ చెప్పారు. గత వారం పేల్చేసిన బెలూన్ కన్నా ఇది చిన్న పరిమాణంలో ఉందని తెలిపారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండోర్ఫ్-రిచర్డ్‌సన్‌లో ఉన్న ఎఫ్-22 యుద్ధ విమానం %ూ×వీ-9ఞ% షార్ట్ రేంజ్ గగనతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణిని ప్రయోగించి ఈ వస్తువును కూల్చేసింది. దీంతో ఇది ముక్కలు చెక్కలు అయింది. గూఢచర్య బుడగ కూల్చివేతతో అమెరికా, చైనా మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. చైనా నిఘా కార్యక్రమంలో భాగమే



ఈ బుడగ అని అమెరికా ఆరోపిస్తోంది. అమెరికా హద్దులు మీరిందని చైనా దుయ్యబడుతోంది. దీని పర్యవసానాలు తప్పకుండా ఉంటాయని హెచ్చరిస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9 గంటలకు అమెరికన్ రాడార్ ఈ వస్తువును గుర్తించింది. ఇది గంటకు 10 నుంచి 20 మైళ్ళ వేగంతో ప్రయా ణించింది. దీనిని కూల్చేసే ముందు అలాస్కాలోని బుల్లెన్ పాయింట్ గగన తలంలో 26 చదరపు కిలోమీటర్ల పరిధిలో విమానాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ వస్తువు గురించి తనకు చెప్పారని, దీనిని కూల్చేసేందుకు మద్దతిచ్చామని కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రుడు ఓ ట్వీట్‌లో తెలిపారు.

# కేజ్రీవాల్‌కు భారీ షాక్ ఇచ్చిన ఢిల్లీ ఎల్‌జీ



న్యూఢిల్లీ : ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ విద్యుత్తు పంపిణీ కంపెనీల బోర్డులలో నియమితులైన ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను ఆ పదవుల నుంచి తొలగించి, వారి స్థానంలో ప్రభుత్వ ఉన్నతాధికారులను నియమించారు. ఈ నేతలు ఆయా కంపెనీలతో కుమ్మక్కయి, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రైవేట్ విద్యుత్తు పంపిణీ కంపెనీలలో ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉంది. ప్రభుత్వ, ప్రజల ప్రయోజనాలను కాపాడటం కోసం వీటిలో ప్రభుత్వ ఉన్నతాధికారులను నియమిస్తూ ఉంటారు. కాంగ్రెస్ సీనియర్ నేత షీలా దీక్షిత్ ఢిల్లీ ముఖ్య మంత్రి గా పని చేసిన కాలంలో ఈ డిస్కమ్‌లు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ప్రభుత్వ ఉన్నతాధికారులను డిస్కమ్‌లలో నియమిస్తున్నారు. కానీ అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను వీటిలో నియమించింది. ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధి జాస్మిన్ షా, ఆ పార్టీ ఎంపీ ఎన్‌డీ గుప్తా కుమారుడు నవీన్ గుప్తా లను ఈ కంపెనీల బోర్డుల్లో నియమించింది. వీరు ఆయా కంపెనీల ప్రతినిధులతో కుమ్మక్కయి, ప్రభుత్వ ఖజానాకు రూ. 8,468 కోట్ల మేరకు నష్టం కలిగించారని స్పష్టమైందని ఢిల్లీ ఎల్‌జీ సక్సేనా చెప్తున్నారు. అనిల్ అంబానీ నేతృత్వంలోని డిస్కమ్‌లకు లబ్ధి చేకూరే విధంగా లేట్ పేమెంట్ సర్‌ఛార్జి రేట్లను 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించడం వల్ల ఈ నష్టం ప్రభుత్వ ఖజానాకు వచ్చిందని చెప్తున్నారు. ప్రైవేట్ డిస్కమ్‌ల బోర్డులలో ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను నియమించడం చట్ట విరుద్ధమని, వీరు ఆ కంపెనీల బోర్డులలోని ప్రతినిధులతో కలిసి, లేట్ పేమెంట్ సర్‌ఛార్జి 18 శాతం నుంచి 12 శాతం వరకు తగ్గిపోవడానికి కారకులయ్యారని సక్సేనా పేర్కొన్నారు. 'నీకు ఇది-నాకు అది' ప్రాతిపదికపై ఈ వ్యవహారం సాగిందని, దీనివల్ల ప్రైవేట్ కంపెనీలు లబ్ధి పొందాయని, ఆ మేరకు ప్రభుత్వ ఖజానాకు గండి పడిందని తెలిపారు. ఈ కంపెనీల బోర్డుల్లో పదవుల నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను తొలగించి, ఆర్థిక శాఖ కార్యదర్శి, విద్యుత్తు శాఖ కార్యదర్శి, ఢిల్లీ ట్రాన్స్‌కో ఎమ్‌డీలను నియమించారు. అనిల్ అంబానీ నేతృత్వంలోని బోర్డులకు కూడా ప్రభుత్వ అధికారులను నియమించారు. అయితే అంతకుముందు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను ఈ పదవుల్లో కొనసాగించాలని పట్టుబట్టింది. దీంతో ఎల్‌జీ ఈ వ్యవహారాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. ఈ బోర్డుల నుంచి ఈ నేతలను తక్షణమే తొలగించాలని కోరారు.

# అపర మృత్యుంజయులు ! .. 101 గంటల తర్వాత బయటకు



అంకారా : టర్కీ, సిరియాల్లో భీకరమైన భూ కంపం సంభవించిన నాలుగు రోజులు గడిచింది. అప్పటి నుండి శిధిలాల కింద చిక్కుకు పోయిన వారిని కాపాడేందుకు సహాయక సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తూనే వున్నారు. తాజాగా 101 గంటల పాటు శిధిలాల్లో చిక్కుకుపోయిన ఆరుగురు సభ్యులున్న కుటుంబం మృత్యువును ఎదిరించి మరీ సజీంగా బయటపడ్డారు. కుప్పకూలిన భవన శిధిలాల్లోనే ఒక చిన్న ప్రాంతంలో కలిసికట్టుగా వుండి ప్రాణాలు నిలుపుకున్న ఆరుగురు వ్యక్తులను విజయవంతంగా వెలికితీసినట్లు సహాయక కార్యకర్త మురత్ బైగల్ మీడియాకు తెలిపారు. అయితే, దిగజారుతున్న ఉష్ణోగ్రతల కారణంగా శిధిలాల్లో చిక్కుకుపోయినవారు జీవించే అవకాశాలు తగ్గుతాయని సహాయక సిబ్బంది పేర్కొంటున్నారు. టర్కీ, సిరియాల్లో భూకంప మృతుల సంఖ్య 22 వేలు దాటింది. టర్కీలో మృతుల సంఖ్య 18,991కి పెరిగిందని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రకటించారు. సిరియాలో ప్రతిపక్షాల అదుపులో వున్న ప్రాంతాల్లో మృతుల సంఖ్య 2,037కి చేరగా, ప్రభుత్వ నియంత్రణలోని ప్రాంతాల్లో మరణించిన వారి సంఖ్య 1340గా వుందని ఆ దేశ రక్షణ వర్గాలు తెలిపాయి. టర్కీ, సిరియాలకు ప్రపంచ దేశాలతో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ఆర్థిక సాయం ప్రకటించాయి. భారత్ 'ఆపరేషన్ దోస్త్' ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ కింద భారీగా రెస్క్యూ, వైద్య బృందాలతో పాటు ఇతర సామగ్రిని పంపింది. భారత సైన్యం హతేయిలో అత్యవసర వార్డుని ఏర్పాటు చేసింది. అమెరికా 85 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. టర్కీ సిరియాలకు సిరియాకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) అండగా నిలిచింది. డబ్ల్యుహెచ్ఒ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ సిరియాలో పర్యటించనున్నారు.

## సరిహద్దు బలగాల స్థానంలో

# గుజరాత్, అస్సాం పోలీసులా ?

న్యూఢిల్లీ: సరిహద్దు భద్రత బలగాల స్థానంలో గుజరాత్, అస్సాం పోలీసులను మోహరింపజేయడంపై సిపిఎం ఆందోళన వ్యక్తం చేసింది. వీరిని వెనక్కి పంపి సరిహద్దు భద్రత విధుల్లో కేంద్ర పారా మిలటరీ బలగాలను మాత్రమే మొహరించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈమేరకు ఇసికి ఒక లేఖ రాశారు. త్రిపుర ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్‌ను నిర్వహించడంలో తలెత్తిన ఆందోళనకర పరిస్థితుల ను కూడా సిపిఎం ఇసి దృష్టికి తీసుకువచ్చింది. తీవ్రమైన ఆరోపణలను ఎదుర్కొంటున్న బిశాల్‌ఘర్ ఎస్‌డిపిఓ రాహుల్ దాస్‌ను తొలగించాలని, ఆయనపై ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేయాలని డిమాండ్ చేసింది. ఎలాంటి భయోత్పాతం లేకుండా త్రిపురలో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల కమిషన్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. గతనెల 19న ఇసితో జరిగిన సమావేశంలో దీనిపై మరోసారి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.
ఒక రాష్ట్ర ఎన్నికలకు ఇతర రాష్ట్రాల పోలీసు బలగాలను మోహరించడం అసాధారణమని ఆ లేఖ పేర్కొంది. అస్సాం ముఖ్యమంత్రి వాస్తవానికి



త్రిపురలో మకాం వేసారని, అందువల్ల ఆ రాష్ట్ర పోలీసుల మోహరింపు అనేది తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందన్నారు.
అలాగే పోస్టల్ బ్యాలెట్ నిర్వహణలో అవకతవకలపై కూడా దృష్టి సారించాలన్నారు. ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి వీలుగా త్రిపుర రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖను కూడా నీలోత్పల్ బసు ఈ లేఖతో జతపరిచారు. అత్యవసర ప్రాతిపదికన కమిషన్ ఈ విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు నీలోత్పల్ బసు తెలిపారు.

# మదుపర్లకు రక్షణ ఎలా?

- 'అదాని' కేసులో కేంద్రానికి సుప్రీం ప్రశ్న
- నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచన
- విచారణ వాయిదా

న్యూఢిల్లీ : అదాని అక్రమాలకు హిండెన్‌బర్గ్ వెలుగులోకి తీసుకువచ్చిన తరువాత స్టాక్ మార్కెట్లు దారుణంగా పతనమైన నేపథ్యంలో భవిష్యత్తులో సాధారణ మదుపర్లకు రక్షణ ఎలా కల్పిస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మదుపర్ల ప్రయోజనాలు కాపాడే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో పాటు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) కూడా స్పందించాలని కోరింది. నియంత్రణా వ్యవస్థను బలోపేతం చేయడంపై సలహాలు ఇచ్చేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ప్రతిపాదించింది. ఈ విషయాలపై అభిప్రాయాలను తెలియచేయడానికి వీలుగా విచారణను 13వ తేదికి వాయిదా వేసింది. అదాని గ్రూపు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని హిండెన్సబర్గ్ ఒక నివేదికను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూపు కంపెనీల షేర్ల ధరలను ప్రభావితం చేయడం ద్వారా స్టాక్ మార్కెట్‌లో ప్రకంపనలు సృష్టించిన ఈ నివేదికపై దర్యాప్తు చేయాలని కోరుతూ రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ అంశాన్ని విచారణకు చేపట్టిన వెంటనే, జస్టిస్ చంద్రచూడ్ బెంచ్‌లోని తన సహచర న్యాయమూర్తులతో ఐదు నిముషాల పాటు చర్చించారు. ఆ తర్వాత సెబి తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఉద్దేశించి మాట్లాడారు. "ఇది ప్రారంభ చర్చ మాత్రమే, వారు కోర్టు ముందుకు ఒక విషయాన్ని తీసుకువచ్చారు. భారత మదుపర్ల ప్రయోజనాలను ఏ విధంగా



కాపాడగలమన్నదే ఇక్కడ ఆందోళన కలిగించే అంశంగా వుంది. ఇక్కడ షార్ట్ సెల్లింగ్ జరిగింది. బహుశా సెబి కూడా దీనిపై దర్యాప్తు చేస్తూ వుండొచ్చు. ఈ షార్ట్ సెల్లింగ్ చిన్న స్థాయిలోనే జరిగివుంటే ఎవరికీ బాధ వుండదు, కానీ ఇది పెద్ద స్థాయిలో జరిగింది. కొన్ని వర్గాల వార్తల ప్రకారం, భారతమదుపర్లకు అనేక లక్షల కోట్ల రూపాయిల నష్టం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో భారత ఇన్వెసర్ల ప్రయోజనాలను మనం ఎలా కాపాడాలి? . భవిష్యత్తులో మరోసారి ఇలాంటిది జరగబోదని ఎలా హామీ ఇస్తాం? దీనిలో సెబి పాత్రఏమిటి?' అని చంద్రచూడ్ ప్రశ్నించారు. ఈ పరిస్థితుల పరిష్కారానికి ముందుగా ఒక కమిటీని వేయాలని ఆయన సూచించారు. తమ సూచనకు కేంద్రం సుముఖంగా వుంటే వెంటనే అందుకు అవసరమైన సమాచారంతో కోర్టుకు హాజరు కావాలని కోరారు. 'సెబీ మీద లేదా ఇతర నియంత్రణా వ్యవస్థలపైనా సందేహాలు వ్యక్తం చేయాలని అనుకోవడం లేదు. కానీ మరింత విస్తృతంగా మేథోమథనం జరగాలన్నదే మా ఉద్ధేశ్యం' అని చెప్పారు.

# అధికారం కోసం బిజెపి నీచపు ఎత్తుగడలు

- సీతారాం ఏచూరి విమర్శ

అగర్తలా: ఎన్నికల్లో గెలుపొందేందుకు ధన, అంగ బలాన్ని ఉపయోగించడంతో సహా అన్ని నీచపుటెత్తుగడలకు బిజెపి పాల్పడుతోందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. త్రిపుర పర్యటనలో భాగంగా అగర్తలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రిపుర ప్రజలు తమని అధికారం నుండి తొలగిస్తారని గ్రహించిన బిజెపి ఎలాగైనా అధికారంలో కొనసాగేందుకుగానూ ఈ ఎత్తుగడలను ప్రయోగిస్తోందనివిమర్శించారు. బిజెపి, కేంద్రం, రాష్ట్ర




ప్రభుత్వంతో కూడిన కూటమి పోలీసులు, ఇతర అధికారులతో కలిసి ఎన్నికల్లో రిగ్గింగ్ చేసేందుకు తీవ్రంగా కుట్ర పన్నిందని విమర్శించారు. పోలింగ్‌కు మూడు రోజులు ముందు బిజెపి, శాంతి భద్రతల సమస్యల ను సృష్టించే అవకాశాలు వున్నాయంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎవరు గెలుపొందుతారు, ఎవరు ఓడిపోతారనేది ఇక్కడ ప్రశుకాదని, రాష్ట్రంలో అవినీతి, భయోత్పాతంతో కూడిన పాలన నెలకొన్న నేపథ్యంలో ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన పునరుద్ధరించాల్సిన అవసరముందని ఏచూరి పేర్కొన్నారు. ఓటు వేసే ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షానికి మద్దతునిచ్చే వారికి బిజెపి, వారి గూండాల నుండి ఇప్పటికే బెదిరింపులు, అడ్డగింపులు మొదలయ్యాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నిర్భయంగా బయటకువచ్చి ఓటు వేసేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలనికోరారు. త్రిపురలో సిపిఎం అభ్యర్థుల తరపున ప్రచారం నిమిత్తం ఆయన గత కొద్ది రోజులుగా ఇక్కడే వున్నారు. బిజెపి ఘోరంగా అధికారాల దుర్వినియోగానికి పాల్పడుతోందని అంటూ ఈ దుర్వినియోగాన్ని, ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనను తక్షణమే నిలుపుచేయాలని ఏచూరి కోరారు. కేంద్ర సాయుధ బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. అక్కడికక్కడే పరిస్థితులను బట్టి అవసరమైన చర్యలు తీసుకునే అధికారాన్ని వారికి కల్పించాలని కోరారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**